# ఆదికాండము 48వ అధ్యాయము

## యోసేపు  మనష్షే ఎఫ్రాయిములతో యాకోబు దగ్గరకు

ఈ సంగతులైన తరువాత-ఇదిగో నీ తండ్రి కాయిలాగా ఉన్నాడని ఒకడు యోసేపుతో చెప్పెను. అప్పుడతడు మనష్షే
ఎఫ్రాయిములు అను తన యిద్దరుకుమారులను వెంటబెట్టుకొని పోగా,  2 ఇదిగో నీ కుమారుడైన యోసేపు నీయొద్దకు వచ్చుచున్నాడని
యాకోబునకు తెలుపబడెను.అంతట ఇశ్రాయేలు బలము తెచ్చుకొని తన మంచముమీద కూర్చుండెను. 3  యోసేపును చూచి- కనాను
దేశమందలి లూజులో సర్వశక్తిగల దేవుడు నాకు కనబడి నన్ను ఆశీర్వదించి4-ఇదిగో నీకు సంతానాభివృద్ధి పొందించి  నిన్ను విస్తరింప
జేసి నీవు జనముల సమూహమగునట్లు చేసి,నీ తరువాత నీ సంతానమునకు  ఈ దేశమును  నిత్యస్వాస్థ్యముగా ఇచ్చెదనని సెలవిచ్చెను.
5 ఇదిగో నేను   ఐగుప్తునకు  నీయొద్దకు రాకమునుపు  ఐగుప్తు దేశములో నీకు  పుట్టిన నీ యిద్దరు కుమారులు  నా బిడ్డలే;  రూబేను
షిమ్యోనులవలె ఎఫ్రాయిము మనష్షే నా బిడ్డలైయుందురు.        6 వారి తరువాత నీవు  కనిన తరువాత సంతానము నీదే; వారు తమ
సహోదరుల స్వాస్థ్యమునుబట్టి వారి పేళ్ల  చొప్పున పిలువబడుదురు.  7  పద్దనరామునుండి నేను వచ్చుచున్నప్పుడు,  ఎఫ్రాతాకు ఇంక
కొంత దూరమున నుండగామార్గమున రాహేలు కనాను దేశములో నా యెదుటమృతి పొందెను.అక్కడ బెత్లెహేమను  ఎఫ్రాతామార్గమున
నేను ఆమెను పాతిపెట్టితినని యోసేపుతో చెప్పెను.

**Chapter 48 :*Joseph visits his dying father.*** 48:1 And it came to pass after these things, that *one* told Joseph, Behold, thy father *is* sick: and he took with him his two sons, Manasseh and Ephraim. 48:2 And *one* told Jacob, and said, Behold, thy son Joseph cometh unto thee: and Israel strengthened himself, and sat upon the bed. 48:3 And Jacob said unto Joseph, God Almighty appeared unto me at Luz in the land of Canaan, and blessed me, 48:4 And said unto me, Behold, I will make thee fruitful, and multiply thee, and I will make of thee a multitude of people; and will give this land to thy seed after thee *for* an everlasting possession. 48:5 And now thy two sons, Ephraim and Manasseh, which were born unto thee in the land of Egypt before I came unto thee into Egypt, *are* mine; as Reuben and Simeon, they shall be mine. 48:6 And thy issue, which thou begettest after them, shall be thine, *and* shall be called after the name of their brethren in their inheritance. 48:7 And as for me, when I came from Padan, Rachel died by me in the land of Canaan in the way, when yet *there was* but a little way to come unto Ephrath: and I buried her there in the way of Ephrath; the same is Bethlehem.

## ఇశ్రాయేలు యోసేపు కుమారులను ఆశీర్వదించుట

8  ఇశ్రాయేలు యోసేపు కుమారులను చూచి- వీరెవరని అడుగగా9   యోసేపు- వీరు నా కుమారులు, వీరిని ఈ దేశమందు
దేవుడు నా కనుగ్రహించెనని తన తండ్రితో చెప్పెను. అందుకతడు-నేను వారిని దీవించుటకు  నా దగ్గరకు వారిని తీసికొని రమ్మనెను.
10 ఇశ్రాయేలు కన్నులు వృద్ధాప్యమువలన మందముగా ఉండెను గనుక అతడు  చూడలేకపోయెను. యోసేపు  వారిని అతని దగ్గరకు
తీసికొని వచ్చినప్పుడు అతడు వారిని  ముద్దుపెట్టుకొని కౌగిలించుకొనెను.  11 ఇశ్రాయేలు యోసేపుతో-నీ ముఖము చూచెదనని నేను
అనుకొనలేదు గాని నీ సంతానమును దేవుడు నాకు కనుపరచియున్నాడనగా  12 యోసేపు అతని మోకాళ్ల మధ్యనుండి వారిని తీసికొని
అతనికి  సాష్టాంగ  నమస్కారము చేసెను.  13 తరువాత  యోసేపు ఇశ్రాయేలు  ఎడమచేతి తట్టున తన  కుడిచేతి   ఎఫ్రాయిమును,
ఇశ్రాయేలు కుడిచేతి తట్టున తన యెడమ చేతి మనష్షేను పట్టుకొని వారి నిద్దరిని అతని  దగ్గరకు తీసికొనివచ్చెను.14 మనష్షే పెద్దవాడై
నందున ఇశ్రాయేలు తల మీద తన కుడిచేతిని మనష్షే తలమీద తన యెడమచేతిని  ఉంచెను.  15 అతడు యోసేపును దీవించి-నా
పితరులైన అబ్రాహాము ఇస్సాకులు ఎవనియెదుట నడుచుచుండిరో ఆ దేవుడు, నేను పుట్టినది మొదలుకొని నేటివరకును  ఎవడు నన్ను
పోషించెనో ఆ దేవుడు, 16అనగా సమస్తమైన  కీడులలోనుండి నన్ను తప్పించిన దూత యీ పిల్లలను ఆశీర్వదించునుగాక అబ్రాహాము
ఇస్సాకులనునా పితరుల పేరును వారికి పెట్టబడునుగాక; భూమియందు వారు బహుగా విస్తరించుదురుగాక అని చెప్పెను. 17యోసేపు
ఎఫ్రాయిము తలమీద తన తండ్రి  కుడిచెయ్యి పెట్టుట చూచినప్పుడు  అది అతనికిష్టము కాకపోయెను గనుక అతడు మనష్షే తలమీద
పెట్టించవలెనని తన తండ్రి చెయ్యి ఎఫ్రాయిము తలమీదనుండి యెత్తి 18 -నా తండ్రీ అట్లుకాదు; ఇతడే పెద్దవాడు,   నీ కుడిచెయ్యి
యితని తలమీద పెట్టుమని చెప్పెను19.అయినను అతని తండ్రి ఒప్పక-అది నాకు తెలియును,  నా కుమారుడా అది నాకు తెలియును,
ఇతడును ఒక జనసమూహమై  గొప్పవాడగును గాని యితని   తమ్ముడు ఇతని కంటె గొప్పవాడగును,   అతని సంతానము జనముల
సమూహమగునని చెప్పెను.20 ఆ దినమందు అతడు వారిని  దీవించి-ఎఫ్రాయిము వలెను మనష్షేవలెను దేవుడు నిన్ను చేయునుగాకని
ఇశ్రాయేలీయులు నీ పేరు చెప్పి దీవించెదరనెను. ఆలాగు అతడు మనష్షేకంటె ఎఫ్రాయిమును ముందుగా ఉంచెను.      21మరియు
ఇశ్రాయేలు- ఇదిగో  నేను చనిపోవుచున్నాను, అయినను  దేవుడు మీకు తోడైయుండి   మీ పితరుల దేశమునకు  మిమ్మును మరల
తీసికొని  పోవును.  22నేను  నీ సహోదరులకంటె  నీకు  ఒక భాగము   ఎక్కువగా ఇచ్చితిని.  అది నా కత్తితోను  నా  వింటితోను

అమోరీయుల చేతిలోనుండి తీసికొంటినని యోసేపుతో చెప్పెను.

***Jacob blesses Joseph's sons.*** 48:8 And Israel beheld Joseph's sons, and said, Who *are* these? 48:9 And Joseph said unto his father, They *are* my sons, whom God hath given me in this *place.* And he said, Bring them, I pray thee, unto me, and I will bless them. 48:10 Now the eyes of Israel were dim for age, *so that* he could not see. And he brought them near unto him; and he kissed them, and embraced them. 48:11 And Israel said unto Joseph, I had not thought to see thy face: and, lo, God hath shewed me also thy seed. 48:12 And Joseph brought them out from between his knees, and he bowed himself with his face to the earth. 48:13 And Joseph took them both, Ephraim in his right hand toward Israel's left hand, and Manasseh in his left hand toward Israel's right hand, and brought *them* near unto him. 48:14 And Israel stretched out his right hand, and laid it upon Ephraim's head, who *was* the younger, and his left hand upon Manasseh's head, guiding his hands wittingly; for Manasseh *was* the firstborn. 48:15 And he blessed Joseph, and said, God, before whom my fathers Abraham and Isaac did walk, the God which fed me all my life long unto this day, 48:16 The Angel which redeemed me from all evil, bless the lads; and let my name be named on them, and the name of my fathers Abraham and Isaac; and let them grow into a multitude in the midst of the earth. 48:17 And when Joseph saw that his father laid his right hand upon the head of Ephraim, it displeased him: and he held up his father's hand, to remove it from Ephraim's head unto Manasseh's head. 48:18 And Joseph said unto his father, Not so, my father: for this *is* the firstborn; put thy right hand upon his head. 48:19 And his father refused, and said, I know *it,* my son, I know *it:* he also shall become a people, and he also shall be great: but truly his younger brother shall be greater than he, and his seed shall become a multitude of nations. 48:20 And he blessed them that day, saying, In thee shall Israel bless, saying, God make thee as Ephraim and as Manasseh: and he set Ephraim before Manasseh. 48:21 And Israel said unto Joseph, Behold, I die: but God shall be with you, and bring you again unto the land of your fathers. 48:22 Moreover I have given to thee one portion above thy brethren, which I took out of the hand of the Amorite with my sword and with my bow.